మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం - 19 - సెప్టెంబర్ - 2024 : పేజీలు 8



## విజయవాడ వరద బాధితులకు రూ.8.20 లక్షలు ముఖ్యమంత్రికి అందజేత



**రాయదుర్గం సెప్టెంబర్ 18 మనంన్యూస్ :**
వరద బాధితులకు రాయ దుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు డిడి రూపంలో సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులను ఆదు కోవడానికి రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన పలువురు దాతలు

మిగతా2లో

# అయ్యో పాపం పసికందు ప్రాణంపై ప్రైవేట్ వైద్యుల నిర్లక్ష్యమా...



- ✦ ఊహ తెలియని పసికందు ప్రాణం గాలిలో...
- ✦ ఆసుపత్రి ఆవరణంలో రోదిస్తున్న బంధువులు
- ✦ డాక్టర్ల నిర్లక్ష్యం పసికందు పైనా...?
- ✦ జాలి లేని డాక్టర్లు చికిత్స చేయడం తగునా
- ✦ డాక్టర్లను దైవంగా చూసే బాధితుల కంట కన్నీరా
- ✦ ఉత్తుత్త వైద్యంతో కాసుల దోపిడీ
- ✦ చిన్నారి మృతికి తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు
- ✦ సమాజానికి ప్రైవేటు వైద్యులు జవాబు ఏమి చెపుతారు
- ✦ ప్రాణం పోగొట్టుకున్న చిన్నారి కుటుంబంపై అంబులెన్స్ డ్రైవర్ బెదిరింపులా
- ✦ టిడిపి ప్రభుత్వం ఇలాంటి ప్రైవేట్ ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని బాధితుల ఆవేదనా

**గుంతకల్లు సెప్టెంబర్ 18 మనంన్యూస్ :**
దీంతో ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. గుంతకల్లు మండల పరిధిలోని తిమ్మా పురం గ్రామానికి చెందిన జాస్మిన్, షఫీ బాషా దంపతుల కుమారుడు ఇంతియాజ్ అలీ (1) ఫిట్స్ వస్తున్నాయంటూ ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చారు. అయితే వైద్యులు ఆక్సిజన్ అందడం లేదని, నీటి బుడగ చేరిందని వారం పాటు వైద్యం చేశారు. వైద్యులు తమకు చేత కాదని కర్నూలు తీసుకెళ్లాలని చెప్పడంతోపాటు వైద్యులే అంబులెన్స్ కూడా ఏర్పాటు చేశారు. దురదృష్టవశాత్తూ.. అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్ లో ఆక్సిజన్ లేకపోవడంతో ఇంతియాజ్ అలీ అనే చిన్నారి మార్గమధ్యంలోనే మృతి చెందాడు. దీంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు చిన్నారి శవంతో ధర్నాకు దిగారు. ధర్నా చేస్తే నిన్ను చంపుతాను అంటూ అంబులెన్స్ డ్రైవర్ బెదిరించాడని చిన్నారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర మనోవేదనకు గురైన చిన్నారు కుటుంబీకులు అంబులెన్స్ అద్దాలను పగలగొట్టారు. రంగ ప్రవేశం చేసిన పోలీసులు చర్చలు చేస్తున్నారు. సీజినల్ వ్యాధులు వస్తే చాలు ప్రజల వద్ద నుంచి కాసులు దండు కోవడమే వీరికి ఆజ్యాంగా మారింది. ఉన్నత అధికారులు

మిగతా2లో






అయ్యో పాపం పసికందు ప్రైవేటు వైద్యుల నిర్లక్ష్యం నిండు ప్రాణం తీసింది. ఆర్.టి గుప్తా ఆసుపత్రిలో తొమ్మిది రోజుల పాటు వైద్యం చేసి రెఫర్ పేరుతో చిన్నారి ప్రాణాలను బలికన్న సంఘటన గుంతకల్లు పట్టణంలో చోటుచేసుకుంది.మృతి చెందిన చిన్నారి శవంతో ఆసుపత్రి ఎదుట తల్లిదండ్రులు ,కుటుంబ సభ్యులు దర్నాకు దిగారు. బంధువులు రోదిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఈ ఆస్పత్రిలో పలుమార్లు జరిగినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు..తాజాగా బుదవారం గుంతకల్లు పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో మరో ఇంతియాజ్ అనే చిన్నారి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.దీంతో చిన్నారి మృత దేహంతో కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు.

## ఎన్‌పిఎస్ వాత్సల్య పథకం ప్రారంభం

✦ ప్రారంభించిన కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ ✦ అనంత జడ్పీలో వీడియో కాన్ఫరెన్స్



**అనంతపురం సెప్టెంబర్ 18 మనంన్యూస్ ప్రతినిధి :**
ఢిల్లీ విజ్ఞాన భవన్ నుండి కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారావాత్సల్య పథకం ప్రారంభించారు.ఈ కార్యక్రమం అనంతపురం జడ్పీ కార్యాలయ డి.పి.ఆర్.సి హాల్లో ఎల్‌డిఎం ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది.కార్యక్రమంలో నాబార్డ్ డి.డి.ఎం. అనురాధ, ఎల్.డి.ఎం.బి. నర్సింగరావు, కె ఎస్ ఆర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు, హెడ్మాస్టర్ నారాయణ, ఎస్ ఎస్ బి ఎన్ హైస్కూల్ విద్యార్థులు మాస్టర్ సునీత, కెనరా బ్యాంక్ రీజనల్ ఆఫీసర్ వీరేష్, నాబార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం పట్ల రైతుల మొగ్గు చూపాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

ప్రకృతి వ్యవసాయం పట్ల రైతుల మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.బుధవారం కలెక్టర్ కళ్యాణదుర్గం, శెట్టురు, కుందుర్పి మండలాలో పర్యటించారు. రైతులకు సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్బంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం ఉన్న ప్రకృతిలో సరైన మతుల్యతను పునరుద్ధరించడానికి రైతులు రసాయనాలు, పురుగుల మందులు ఉపయోగించకుండా తమ పొలాల్లో సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలన్నారు. త్వరలో బెంగళూరు, హైదరాబాద్ వంటి మెట్రో నగరాల నుంచి కార్పొరేట్ సంస్థలను ఆహ్వానిస్తూ జిల్లా స్థాయిలో వ్యవసాయోత్పత్తుల కొనుగోలుదారుల-క్రయదారుల సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.



**అనంతపురం, సెప్టెంబర్ 18 మనం న్యూస్ ప్రతినిధి :**
కళ్యాణదుర్గం మండలం వెంకటంపల్లిలో నిర్మాణ దశలో ఉన్న కోల్డ్ స్టోరేజీ, కలెక్షన్,గ్రేడింగ్ సెంటర్ సౌకర్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. నాబార్డు నిధులతో యాసియన్ ఫ్రాటెర్నా ఎకాలజీ సెంటర్ ద్వారా అమలవుతున్న పలు వాటర్‌షెడ్ నిర్మాణాలపై రోజంతా పర్యటించిన సందర్భంగా అనంతపురం జిల్లా శెట్టురు మండలం యర్రబోరే పల్లి, కుందుర్పి మండలం అప్పిలేపల్లి, కళ్యాణదుర్గం మండలం మల్లాపురంలలో కలెక్టర్ రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. సహజ వ్యవసాయ పద్ధతుల ద్వారా అనేక వందల ఎకరాల బీడు భూములను పచ్చని ప్రకృతి దృశ్యాలుగా మార్చవచ్చన్నారు.యర్రబోరేపల్లిలో నాబార్డు నిధులతో ముగింపు దశలో ఉన్న ప్రాజెక్టు ప్రయోజనాలను ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద గ్రౌండింగ్ చేయడం ద్వారా ముందుకు తీసుకెళ్లాలని మండల అభివృద్ధి అధికారులను జిల్లా కలెక్టర్ కోరారు.యర్రబోరేపల్లి వద్ద రైతులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ వాటర్‌షెడ్ ప్రాజెక్టు ద్వారా తమ పంటలకు సరిపడా నీటిని అందించడంలో వారు కష్టపడి సాధించిన విజయాన్ని తెలుసుకున్నారు. సాగు ఖర్చు తగ్గించేందుకు ఇంకా ఎలాంటి సహకారం కావాలో జాబితాను సిద్ధం చేయాలని కోరారు. "సేంద్రీయ లేదా సహజంగా పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు

మిగతా2లో

# అయ్యో పాపం పసికందు ప్రాణంపై ప్రైవేట్ వైద్యుల నిర్లక్ష్యమా



ఆర్‌టి ,గుప్తా ప్రైవేట్ ఆసుపత్రిలో మరొకసారి పునరుత్వం కాకుండా ఇలాంటి చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. విషయం తెలుసుకున్న అనంత పురం జిల్లా వైద్య అధికారి డిఎంఅండ్‌హెచ్ఓ ఈ బి దేవి గుంతకల్లు ఆర్టి గుప్తా హాస్పిటల్‌కి చేరుకుని గుంతకల్లులో మృతిచెందిన చిన్నారి విషయంపై డిఎం హెచ్ఓ భ్రమరాంబ దేవి ప్రైవేట్ ఆస్పత్రి డాక్టర్లపై సీరియస్ అయ్యారు. ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమడితే శిక్షలు తప్పమన్నారు. అనంతరం ఆమె ఆకస్మికంగా విజిట్ చేసిన ప్రైవేట్ ఆస్పత్రిలో డిఎం అండ్ హెచ్ ఓ చిన్నారి మృతి పై క్షుణ్ణంగా రికార్డులను పరిశీలించారు. చిన్నారి మృతికి గల కారణాలపై ఆరా తీశారు. ఆక్సిజన్ లేకుండా చిన్నారిని తీసుకెళ్లిన అంబులెన్స్ ను సీజ్ చేసి ఆర్టిఓ కు అప్పగించాలని ఆదేశించారు.

# ఎంబీబీఎస్ విద్యను విద్యార్థులకు దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**కనేకల్ సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎంబిబిఎస్ విద్యార్థులకు విద్యను దూరం చేస్తోందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు. పులివెందుల మెడికల్ కళాశాలకు మూడో విడత కౌన్సెలింగ్ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థుల పక్షాన నిలబడి పోరాటం చేసేందుకు పిడిఎస్యు సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులు ఇచ్చిన కళాశాలలో మౌలిక వసతులు కల్పిం చలేమని చెప్పడం సిగ్గుచేటుగా ఉందని, వైద్య విద్యను అభ్యసించే విద్యా ర్థులకు కౌన్సిలింగ్ కల్పించాలని మల్లెల ప్రసాద్ డిమాండ్ చేశారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులు ఇచ్చిన పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు కేటాయించవద్దని రాష్ట్ర ప్రభుత్వమే లేఖ రాయడం తగదన్నారు. రాష్ట్రంలో వేలాదిమంది విద్యార్థులు లక్షల రూపాయలు చెల్లించి కోచింగ్లు తీసుకుని ర్యాంకులు సాధిస్తే, నేడు సరిపడే సీట్లు లేక ఇతర దేశాలలో వైద్య విద్యను అభ్యసించడానికి మధ్యతరగతి విద్యార్థులు వెళ్తున్నారని, మన రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన మెడికల్ కళాశాలలో ఉన్న సీట్లను భర్తీ చేస్తే మన రాష్ట్ర విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కానీ ప్రభుత్వం నూతన మెడికల్ కళాశాలలో మౌలిక వసతులు నిర్వహణ ప్రొఫెసర్లు నియామకం చేపట్టకపోవడం వైద్య విద్యార్థులను తీవ్రంగా అవమానించడమేనన్నారు. కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్ ఎం సి కి రాసిన లేఖను వెనక్కు తీసుకోవాలని కోరారు, లేనిపక్షంలో వైద్య విద్యార్థుల పక్షాన పోరాడుతామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న నారా లోకేష్ జోగలం పాదయాత్ర చేస్తున్న సమయంలో వేలాదిమంది విద్యార్థుల మధ్య వైసీపీ ప్రభుత్వం వైద్య విద్యను వ్యాపారంగా మార్చిందని, దగ్గరుండి డబ్బులు దోచుకోవడానికి జీవోలు ఇచ్చిందన్నారు. ఇప్పుడు ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఇలా చేయడం తగదన్నారు. వైద్య విద్యార్థులకు గత ప్రభుత్వంలోనే కనీసం కొంత నైనా న్యాయం జరిగిందని, వారి తల్లిదండ్రులకు మేము నాయకత్వం వహించి పోరాటం సాగిస్తామన్నారు. వైద్య విద్యను కార్పొరేట్ కళాశాలకు ధర దత్తం చేస్తున్న ప్రయత్నాలను మేము అడ్డుకుంటాం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆలోచన చేసి తీసుకునేటువంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పిడిఎస్ తరపున డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులను కలుపుకుని ఆందోళన కార్యక్రమం చేపడతామని ఇండియా కూటమి ప్రభుత్వానికి తగ్గు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్, కనేకల్ మండల పిడిఎస్యు నాయకులు శ్యాం ప్రసాద్ భరణి పూల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# విజయవాడ వరద బాధితులకు రూ.8.20 లక్షలు ముఖ్యమంత్రికి అందజేత

### సింగ్ నగర్ స్థానికులకు 5 వేల జీన్స్ ఫాంట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలవ



ముం దుకు వచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. అందులో భాగంగానే గార్మెంట్స్ అసోసియేషన్ రూ.3 లక్షల రూపాయలను డీడీ రూపంలో సి.ఎం. సహాయ నిధికి అందిం చారన్నారు. అలాగే వారితో పాటు పలువురు పరిశ్రమల యజమానులు కూడా సహాయం అందించారన్నారు నియోజకవర్గం తరపున ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బుధవారం మధ్యాహ్నం రూ.8.20 లక్షలను డీడీల రూపంలో అందజేశారు. ఈ కార్యక్ర మంలో రాయదుర్గం గార్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టంకశాల హనుమంతు, కేబి మురళి కృష్ణ, బిసా శ్రీనివాసులు, జి. నాగేంద్ర ప్రసాద్, మంత శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే విజయవాడ సింగ్ నగర్ లో ఉదయం 5 వేల జీన్స్ ప్యాంట్లను స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావు అధ్వర్యంలో కలిసి వరద బాధితులకు అందజేశారు.

# ప్రకృతి వ్యవసాయం పట్ల రైతుల మొగ్గు చూపాలి



అధిక ధరలను అందించడం కోసం, కొనుగోలు దారులను జిల్లాకు తీసుకువస్తామన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్‌లో ఏర్పాటు చేసిన పౌష్టికాహార వారోత్సవంలో ఆయన పాల్గొని గర్భిణీ స్త్రీలుక్రమంతప్పకుండా ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. వర్షాధార రైతుల సహకార సంఘంలో చేరిన 22 మంది రైతులకు చెందిన 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అప్పిలేపల్లి అగ్రోకాలజీ బ్లాక్‌లో ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్, నాబార్డ్ ద్వారా ప్రోత్సహించబడిన ఐదు-పొరల వ్యవసాయ నమూనాతో బంజరు భూమిని పచ్చని ప్రకృతి దృశ్యంగా మార్చవచ్చున్నారు. మహిళా రైతుల అనుభవాలను కలెక్టర్ తెలుసుకు న్నారు. సహజ వ్యవసాయ పద్ధతులు, వార్షిక పంటలతో పాటు పండ్ల చెట్లను నాటడం ద్వారా బీడు భూములను విజయవంతంగా సాగు భూములుగా మార్చవచ్చున్నారు. శిక్షణ పొందిన వారు జిల్లాలోని ఇతర రైతులకు శిక్షణ ఇవ్వాలన్నారు. వాటర్‌షెడ్ ప్రాజెక్టులు, భూసార పరిరక్షణ పద్ధతులు, ట్రెంచింగ్, బండింగ్‌లు, రైతులకు నీరు అందేలా చేయడం వంటి పనులను ఎ.ఎఫ్.ఎకాలజీ సెంటర్ చేపట్టడం అభినంద నీయమన్నారు. ఈ సందర్భంగా మల్లాపురం, యర్రబోరేపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో వ్యవసాయానికి సాగు నీరు అందక, భూగర్భ జలాలు లేక ఇబ్బందులు కలిగేవన్నారు. కొన్ని చోట్ల తాగునీటిలో కూడా ఫ్లోరైడ్ అధికంగా ఉండేదన్నారు. సహజ వ్యవసాయానికి ఇన్‌పుట్ సబ్సిడీని అందించాలని మల్లాపురం గ్రామస్థులు కలెక్టర్ ను కోరారు. ఇలా చేస్తే వచ్చిన ఉత్పత్తులకు అధిక ధరలు పొందడానికి ప్రోత్సాహకంగా పనిచేస్తుందన్నారు. “సహజ పద్ధతుల ద్వారా కూరగాయలు, వేరుశెనగ పండించేటప్పుడు తమకు తక్కువ దిగుబడి వస్తుందని, కనుక అధిక ఆదాయాన్ని తిరిగి పొందేందుకు, అనేక మంది రైతులు ఎరువులు పురుగుల మందులను ఉపయోగి స్తున్నాం న్నారు. మల్లాపురంలోని సహజ వ్యవసా యంలో శిక్షకురాలువన్నూరమ్మప్రసంగించారు. అనంతరం రైతులకు మట్టి నమూనా పరీక్ష కార్డులు, ఉలవలను జిల్లాకలెక్టర్‌చేతులమీదుగాఅందజేశారు. మల్లాపురం, యర్రబోరేపల్లిలలో జరిగిన సమా వేశానికి రెవెన్యూడివిజనల్‌అధికారిణిరాణి సుస్మిత, ఎంఆర్ఓలు, ఎంపిడిఓలు, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ, ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. రఘునాథ్ రెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి బిఎంవి నరసింహారావు, అనుబంధ డైరెక్టర్ వై.వి. మల్లారెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం



**ధర్మవరం సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** పట్టణంలోని కే. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కలసి కళాశాల ఆవరణంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రభుత్వ, క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ అధ్వర్యంలో చేపట్టిన స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత” నినాదంతో ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు అనేక కార్యక్రమాలు తలపెట్టడం జరిగింది. అందులో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది కళాశాల ఆవరణంలో పెద్ద ఎత్తున పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. రోడ్ల శుభ్రత, రాళ్ళు రప్పల ఏరివేత, పిచ్చిమొక్కల తొలగింపు, తదితర అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె ప్రభాకర్ రెడ్డి ప్రసంగిస్తూ మన ఇళ్ల ప్రాంగణాన్ని అందరం ఏ విదంగా పరిశుభ్రంగా వుంచుకొంటామో, అదేవిధంగా మన కళాశాల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యతయని పేర్కొన్నారు. కార్య క్రమంలో అధ్యాపకులు డా. త్రివేణి, డా.ఎస్. షమీవుల్లా, డాక్టర్ బి. గోపాల్ నాయక్, ఎ. కిరణ్ కుమార్, ఎస్. పావని, యం. భువనేశ్వరి, పుష్పవతి, బి.ఆనంద్, వి.హైమవతి, వై.తాహిర్ అలీ,తదితర అధ్యాపక, అధ్యాప కేతర బృందం ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పల్లెకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**అనంతపురం. సెప్టెంబర్ 18**
**మనం న్యూస్ ప్రతినిధి :**

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం అనంతపురంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని బస్టాండ్ సమీపంలో గల పల్లె నివాసానికి ఉదయం నుంచే మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి భారీగా తరలివచ్చారు. అనంతపురం, సత్యసాయి జిల్లాలలోని టీడీపీ ,జనసేన, బిజెపి, నాయకులు కార్యకర్తలు అభిమానులు, అధికారులు, అనధికారులు, తదితరులు భారీగా తరలివచ్చారు. పుట్టపర్తి నియోజకవర్గం పరిధిలోని ఓడి చెరువు, ఆమడగూరు,నల్లమాడ, బుక్కపట్నం,కొత్త చెరువు, పుట్టపర్తి మండలాల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చి మాజీ మంత్రి కి పుష్ప గుచ్ఛం అందించి స్వీట్స్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాక అనంతపురం , హిందూపురం, గుత్తి, గుంతకల్లు,కదిరి, ధర్మవరం,కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం, ముదిగుబ్బ ప్రాంతాల నుంచి పల్లె అభిమానులతోపాటు బాలాజీ,పీవీ. కేకే, కళాశాలలు, సప్తగిరి పాఠశాలల ఉద్యోగులు, సిబ్బంది భారీగా తరలివచ్చారు. బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు. మాజీ మంత్రి పల్లె రఘునాధ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు, కళాశాల యాజమాన్య ప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బంది మాజీ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. కళాశాల ఆవరణలో విద్యార్థులు , ఉద్యోగులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేశారు. అంతకు మునుపు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రామ్ నగర్ లో ఉన్న మాజీ మంత్రి వియ్యంకుడు కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి అయన సతీమణి సౌభాగ్య రాణి లు పల్లె రఘునాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రికి విద్యుత్, రెవిన్యూ, పీ.ఆర్.వైద్య ఆరోగ్య శాఖ అటవీ, పంచాయతీ రాజ్ ఉద్యోగులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పీవీ కేకే కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, బండి రమేష్ బాబు, శర్మ ,మనోహర్,రెడ్డి, రవీంద్రా రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, రమణ,సంతోష్ కుమార్ రెడ్డి, బాషా, ధనుంజయ రెడ్డి, రెవిన్యూ విశ్రాంత అధికారి వెంకటేష్, మేనేజర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం..

### విద్యుత్ స్థంభాన్ని డీ కొన్న ట్రాక్టర్
### వెంటనే కొత్త స్థంబాన్ని వేయించిన మంత్రి సిబ్బంది

**ధర్మవరం సెప్టెంబర్ 18 మనంన్యూస్:** పట్టణంలోని యాదవ్ వీధిలో బుధవారంఉదయంఓఇసుకట్రాక్టర్ విద్యుత్ స్తంభాన్ని డీ కొంది. సంఘటనపై సమాచారంఅందగానేరాష్ట్రమంత్రి,ఎమ్మెల్యేసత్య కుమార్ యాదవ్ కార్యాలయ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలిం చారు.మంత్రి కార్యాలయ ఇన్చార్జ్హరీష్అక్కడివాసులకుభయపడ వద్దని సూచించారు. జరిగిన సంఘట నపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. వెంటనే విద్యుత్ అధికారులు, సిబ్బందిఅక్కడికిచేరుకొనిధ్వంసమైనవిద్యుత్స్తంభాన్నితొలగించి,కొత్త స్తంభా న్నిఏర్పాటుచేసారు.దీనితోఅక్కడిప్రజలుమంత్రిసిబ్బందికికృతజ్ఞతలు తెలిపారు.



# జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత ముద్దరంగప్పకు ఘన సన్మానం



**అమరాపురం, సెప్టెంబర్ 18,మనంన్యూస్:** అమరాపురం మండలం,కె. శివరం ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుపండిత్ ఇ. ముద్ద రంగప్పకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం శివరం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో శాలువాకప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనాథ్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాబ్యాసం అందిస్తున్న పాఠశాల తెలుగు పండిత్ ముద్దరంగప్పకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు దక్కడం మనం దరి అదృష్టమన్నారు. భవిష్యతలో ఇలాంటి మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలని ఎచ్ఎం అకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఎన్. వి. రమేష్ ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నివాసాల నడుమ శుభ్రంగా ఉంచుకోవాలి




**రాప్తాడు, సెప్టెంబర్ 17, మనంన్యూస్:** రాప్తాడు గ్రామంలోని ప్రజలం దరూ నివాసాల నడుమ శుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ సాకే తిరుపాలు పిలుపునిచ్చారు. ఎంపీడీవోసాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో బుధవారం రాప్తాడులో స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద´ర్భంగా సర్పంచుతిరుపాలు, ఎంపీడీవో సాల్మన్ రాజు మాట్లాడుతూ పరిసరాల పరిశు భ్రత, ప్రాధాన్యత, మరుగుదొడ్ల యొక్క ఆవశ్యకత, పర్యావరణ పరిరక్షణపై వివరించారు.అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో కూడా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి జాతిపిత మహాత్మ గాంధీ జన్మదినం అక్టోబర్ 2 వరకు జరుగుతాయిఅని తెలిపారు. పొడి చెత్త తడి చెత్తపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ.వో.ఆర్.డి టి .నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల 20న పర్యటన

### బూదిగుమ్మ గ్రామం వద్ద “జనం బాట “కార్యక్రమం



**బెలుగుప్ప సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే మన ఆంధ్రరాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్బెలుగుప్పమండలంలో పర్యటిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికా ర్జున, జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య, మండల కన్వీనర్ నరసాపురం ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని బూదుగుమ్మ గ్రామంవద్దఉన్నఆంజనేయస్వామి దేవస్థా నం దగ్గర జనం బాట అనే కార్యక్రమానికి హాజరవుతున్నట్లువారు పేర్కొన్నారు. కావున బెలుగుప్ప మండలం లోని తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు సాను భూతిపరులు అందరూ హాజరుకావాలని వారు తెలిపారు.

# మోడల్ కాలనీలో దాహార్తిని తీర్చిన కౌన్సిలర్ రహమత్

**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 18 మనం న్యూస్ :**
స్థానిక మున్సిపల్ పరిధిలోని మోడల్ కాలనీలో గల 12 వార్డులో గత పది రోజులగా తాగునీరు సరఫరా నిలిచిపోవడంతో కాలనీవాసులు తాగు నీటి కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. మున్సిపాలిటీకి సంబంధించిన కొళాయిల నీరు ఉన్నట్టుండి రాకపో వడంతో తాగునీటి కోసం కాలనీ వాసులు పగలు రాత్రి అనే తేడా లేకుండా నీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపు రించింది. ప్రజల కష్టాలు తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ రహమత్ బీ ఎంతో దృఢ సంకల్పంతో మంగళవారం 12 వ వార్డు ప్రజలకు తాగునీరు( ఫిల్టర్ వాటర్) సరఫరా చేసి ప్రజల సమస్యలు




తీర్చారు. గత 10 రోజుల నుండి మున్సిపాలిటీ నీరు రాకపోవడంతో నీటి కోసం మహిళలు ఇతర ప్రాంతాల నుండి తాగునీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. అయితే స్థానిక సచివాల సిబ్బంది కానీ, మున్సిపల్ అధికారులు గాని తాగునీటి సమస్య పట్టించుకున్న పాపాన పోలేదని మహిళల ఆరోపించారు.నీటి సమస్యను తెలుసుకున్న కౌన్సిలర్ రహమత్ బి తన సొంత నిధులతో 12వ వార్డులో వీధి వీధినా కలియ తిరిగి ట్యాంకర్ల ద్వారా తాగునీరు( ఫిల్టర్ వాటర్) అందించారు.తమ సమస్య తెలుసుకున్న కౌన్సిలర్ రహమత్ బీ కాలనీ వాసులకు ఫిల్టర్ వాటర్ సరఫరా చేయడం చాలా సంతోషమని మహిళలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

# వరదబాధితుల కోసం బిక్షాటన



**సోమందేపల్లిటౌన్ సెప్టెంబర్18 మనంన్యూస్ :** ఇటీవల ఏపీలోని విజయవాడలో సంభవించిన పెను విపత్తు, వరద తాకిడికి వంద లాది గృహాలు నేలమట్టమై, సుమారు 40 మంది దాకా ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన యావద్దేశాన్ని కలచి వేసిం ది. వరద తాకిడికి జనజీవనం అతలాకుతలమై, వేల మంది నిరాశ్రయులయ్యారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన కుటుంబాలకు ఇల్లు కోల్పోయిన వారికి ఒక విధంగా, మరణించిన కుటుంబాల వారికి ఒక విధంగా,పాక్షికంగా దెబ్బ తిన్న ఇళ్లకు మరొక విధంగా, ఆటోలు రిక్షావాలా లకు ఆర్థిక సహాయాన్ని అందించడానికి ముం దుకు రావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ఇతరత్రా ముఖ్య మంత్రి సహాయనిధికిపెద్ద ఎత్తున విరా ళాలు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. అందులో భాగంగాశ్రీ సత్య సాయి జిల్లా సోమందేపల్లి మండలంలోని ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు వరద బాధితుల సహాయార్థం విద్యార్థిని విద్యార్థులతో గ్రామంలో భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు.విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాల, క్రీస్తుజ్యోతి,వివేకానంద,సరస్వతి విద్యామందిర్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు గ్రామంలో బిక్షాటన చేసారు. పాఠశాలల ప్రధానో



పాధ్యాయుల సమక్షంలో స్థానిక ఎన్టిఆర్ సర్కిల్లో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎయస్ ఐ మురళి వరద బాధితులకు తన వంతు సహాయం అందించారు .అనంతరం విద్యార్థులు గ్రామపురవీధులలోబిక్షాటన చేసారు. కార్యక్ర మంలో ప్రవేటు పాఠశాలల ప్రధానోపాధ్యా యులు మల్లికార్జున,క్రిష్ణవేణి, ప్రసాద్, రామకృ ష్ణారెడ్డి, శ్రీనివాసులూ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు విరాళం



**పుట్టపర్తి సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** వరద బాధితుల సహాయార్థం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఊరు వాకిలి సురేష్ నాయుడు బుధవారం విజయవాడలో మంత్రి లోకేష్ కు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ సురేష్ నాయుడు చేస్తున్న పలు సేవ కార్యక్ర మాలకు ఇప్పుడు అందిస్తున్న విరాళంపైఅభినందించారు. ఈ సందర్భంగా సురేష్ నాయుడు నారా లోకేష్ దృష్టికి పుట్టపర్తి పుడ చైర్మన్ ఇవ్వాలని మంత్రి లోకేష్ ను కోరారు. దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి త్వరలో మంచి రోజులు రాబోతున్నాయని మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు వెళ్లాలని మంత్రి లోకేష్ తెలిపినట్లు సురేష్ నాయుడు తెలిపారు.

# అందాకారంలో బెలుగుప్ప...ఎక్కడ ఏముంటాయో తెలియదప్ప

### నెలరోజులుగా వెలగని వీధి దీపాలు – పట్టించుకోని అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధి

**బెలుగుప్ప సెప్టెంబర్ 19 మనం న్యూస్:**
అందాకారంలో బెలుగుప్ప... ఎక్కడ ఏముం టాయో తెలియదప్ప అంటూ మండల కేంద్రానికి చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజుల నుండి బెలుగుప్ప మండల కేంద్రం లోని ప్రధాన రహదారి లక్ష్మీ బజార్ ,బోయగిరి ,ఎర్ర స్వామి గుడి కాలనీ ,కురు బగేరి,శ్రీనివాస పాఠశాల దగ్గర ఉన్న ఆర్డిటి కాలనీలలో వీధిలైట్లు వెలగకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఇందుకు సంబంధించిన అధికారులకు స్థానిక ప్రజాప్రతిని కి తెలియజేసిన వారు పట్టించుకోవడంలేదని మండల కేంద్రంలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డిటి కాలనీకి పోవు ప్రధాన రహదారిలో వీధిలైట్లు లేకపోవడంతో నడిచి వెళ్లాలంటే రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ కంపలు ఉన్నాయని విష పురుగులు రాత్రి సమయాలలో రహదారి మీద వచ్చి ఉంటాయని వారు అంటు న్నారు. అదేవిధంగా బీసీ హాస్టల్ వెనుక వైపు ఉన్న కొత్త కాలనీలో ఎన్నో రోజుల నుండి వీధిలైట్లు లేక అక్కడున్నప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. అంతేకాకుండా గిరిజన తండాలో వీధిలైట్లు లేక అక్కడున్న గిరిజనులు అనేకవస్థలు పడుతున్నారు. కావునఇప్పటికైనాఇందుకుసంబంధించిన అధికా రులు,ప్రజాప్రతినిధులుస్పందించి బెలు గుప్ప మండల కేంద్రంలోను, గిరిజన తండాలోనూ వీధి లైట్లుఏర్పాటుచేయాలని వారు తెలియజేస్తున్నారు.

# డిఎస్పీగా వెంకటేష్ బాధ్యతలు స్వీకరణ

**రాప్తాడు, సెప్టెంబరు 18, మనంన్యూస్:** అనంతపురం రూరల్ డిఎస్పీగా వెంకటేష్ బుధవారంరాప్తాడులో బాధ్యతలు స్వీకరిం చారు.రాప్తాడులోవిధులునిర్వహిస్తున్న డి.ఎస్.పి వెంకట శివారెడ్డి బదిలీపై వెళ్లారు. సర్కిల్ పరిధిలోని పలువురు సిఐలు, ఎస్సైలు స్థానిక స్టేషన్లో హాజరై డిఎస్పీకి స్వాగతం పలికారు.



# ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

– 10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం – డిఎస్పి మహేష్



**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలోని వివిధ ప్రాంతాలలో నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాలను చోరీలకు పాల్పడుతున్న ఓ దొంగను పోలీసులు అరెస్ట్ చేశారు.అతని వద్ద నుండి 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేస్తున్నట్లు హిందూ పురం డిఎస్పీ కేవీ మహేష్ వెల్లడించారు.బుధవారం హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి కెవి మహేష్ సిఐ లతో కలిసి విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు.పెద్దకమ్మవారిపల్లి ముమ్మినేని రమేశ్ ఏ రమేశ్ ఏ మారుతి(31) తాగుడుకు బానిస అయిచెడు వ్యసనాలకు డబ్బు ఇచ్చే వారు ఎవరూ లేకపోవడముతో మద్యం తాగడానికి డబ్బు లేక పోవడముతో ఏదో విధముగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యముతో ద్విచక్ర వాహనములను సులభంగా దొంగతనాలు చెయ్యవచ్చని నిర్ణయించుకున్నారు.కొంత కాలము నుండి హిందూపురం పట్టణము పరిసర ప్రాంతాలలోనూ మరియు కర్నాటక రాష్ట్రములో మోటార్ సైకిల్స్ దొంగతనం చేసి వాటిని అమ్ముకుని వచ్చిన డబ్బుతో తన విలాసాలకు వాడుకునే వాడు. ఇప్పటికీ సుమారు 20 రోజుల క్రితం హిందూపురంలో పాత రైల్వే స్టేషన్ ముందర గల ఆటో స్టాండ్ వద్ద నిలిపి ఉన్న హీరో గ్లామర్ మోటార్ సైకిల్ ను దొంగతనం చేశారు. అంతకు మునుపు తర్వాత హిందూపురం పట్టణము, పరిసర ప్రాంతాలలోనూ కర్నాటక రాష్ట్రములో 8 మోటార్ సైకిల్ లను దొంగతనం చేశాడు. ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకుడిఎస్పీ మాహేష్ పర్యవేక్షణలో కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేదించారు. రాబడిన సమాచారం మేరకు ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ నాయుడు, రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ అబ్దుల్ కరీం రూరల్ అప్ గ్రేడ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్ వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, సునీల్ నాయక్, మహేష్, కానిస్టేబుల్స్ రాము, రంగ స్వామిలు, పై ముద్దాయిని అదుపులోనికి తీసుకొని విచారించి, హిందూపూర్ టౌన్, రహమత్ పూర్ సర్కిల్ వద్ద అరెస్టు చేశారు.మొత్తం 10 మోటార్ సైకిల్ లను ముద్దాయి నుండి రికవరి చేసి రిమాండ్ కు తరలించారు.జిల్లా ఎస్పి రత్న రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ అబ్దుల్ కరీంను రూరల్ అప్ గ్రేడ్ ఇన్స్పెక్టర్ ఆంజ నేయులును వారి సిబ్బందిని అభినందించారు.

# ధర్మవరంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం..

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పిలుపు



**ధర్మవరం సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణంలో బుధవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ కార్యాలయ సిబ్బంది, బీజేపీ, టీడీపీ నాయకులు, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది కలిసి పరిసరాలను పరిశుభ్రం చేసారు. ఈ కార్యక్రమం అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ,"ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రతిరోజూ శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించను న్నామన్నారు.పరిశుభ్రత మన ఆరోగ్యంలో మూలస్తంభం వంటిదన్నారు. అపరిశుభ్ర వాతావరణంలో ఇన్ఫెక్షన్లు ఎక్కువై ప్రజలు అనారోగ్యాలకు గురవుతారన్నారు. కనుక డ్రైనేజీ కాలువలను పరిశుభ్రంగా ఉంచడం అత్యవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలు అవగాహన పెంపొందించు కోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రయత్నంలో భాగస్వామ్యమయ్యేలా చూస్తామని, తద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలికి తీసుకురావచ్చని వారు తెలియజేశారు.కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది,మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు శాంసన్, కేశవ, ప్రభుత్వ ఆసుపత్రి నర్సులు, పారిశుద్ధ్య కార్మికులు, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిశ్ సుధాకర్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, రామాంజనేయులు, మిరియాల అంజి,హొటల్మారుతివెంకటేష్, బీరే శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాలి

– సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వరకు గ్రమల్లో పరిశుభ్రత పనులు – ఎంపిడిఓ భాస్కర్



**అమరాపురం, సెప్టెంబర్ 18,మనంన్యూస్:** ప్రభుత్వం ఎంతగానో చేపట్టిన జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశాలమేరకు నిర్వహిస్తున్న స్వచ్ఛ హీ సేవా కార్యక్రమాలను ఉద్యమ స్ఫూర్తితో నిర్వహించాలని ఎంపిడిఓ ఎ. భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ రోజైన బుధవారం మండలంలోని గ్రామపంచాయతీ కేంద్రాలలో జాతీయ ఉపాధి హామీ పథకంద్వారా పచ్చని చెట్లు పెంచేదానిలో భాగంగా ప్లాంటేషన్ మొక్కలు పెట్టడం జరిగిందన్నారు. దింతో పాటు గ్రామ పంచాయతిల పారిశుద్య కార్మికులకు శానిటేషన్ కు సంబందించిన కిట్లు పంపిణీ చేయడం జరిగింద న్నారు.మొదటి రోజు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించిన విషయం తెల్సిందేనన్నారు. రెండవ రోజు ప్లాంటేషన్లో భాగంగా మొక్కలు పెట్టామన్నారు.మూడవ రోజైన గురువారం గ్రామాల్లో సేకరించిన చెత్త చెదారం డంపింగ్ చేసేందుకు స్థలాలు గుర్తించడం పరిశుభ్రత పట్ల ప్రజల్లో అవగాహన తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టత్మకంగా చేపట్టిన స్వచ్ఛ హీ సేవా గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలనుఉద్యమస్ఫూర్తితో చేపట్టనున్నట్లు ఎంపిడిఒ వివరించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్డీ నాగముని,పంచాయతీ కార్య దర్శులు, సచివాలయ సిబ్బంది,పారిశుధ్యకార్మికులు,ప్రజలు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలనకు రాజీలేని కఠిన చర్యలు

– ప్రజల్లో మమేకమై బాధితులకు న్యాయం కోసం నాణ్యమైన సేవలు – మడకశిర అర్బన్ సిఐ ఎం రామారావు



**మడకశిర, సెప్టెంబర్ 18,మనంన్యూస్:** మడకశిరలో అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలనకు రాజీలేని కఠిన చర్యలు తప్పవని మడకశిర అర్బన్ సిఐ ఎం.రామారావు తెలిపారు. బుదవారం తన కార్యాలయంలో తనను కలసిన మనం ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరైన మడకశిర ప్రాం తంలో ప్రజలతో మమేకమై న్యాయంకోసం పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రజలు, పోలీసులు వేరేకాదని ఇద్దరు సోదర బావంతో కలసిమెలసి శాంతిభద్రతలు పరిరక్షణకు పాటు పాటుపడుదామని ఆయన కోరారు. గ్రామాల్లో మట్కా,పేకాట,తదితర జూదాలతో పాటు, ప్రభుత్వ నిషేధిత వస్తువులు అమ్మకాలకు పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక పోలీస్ నిఘా పెంచేదిశగా చర్యలు చేపట్టానున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజలను పట్టి పీడిస్తూ అక్రమ సంపాదన చేసుకుంటున్న దుర్మార్గులు ఇకనుంచి వాటికి స్వస్తి పలికితే మంచిదని లేని పక్షంలోతోక జాడించాలని చూస్తేమాత్రం అలాంటి వారు ఎంతటివారైనా సరే ఉపేక్షించే ప్రసక్తే ఉండదన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా ఎవరైనా పేకాట, మట్కా, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడు తుంటే ప్రజలు నిర్భయంగా పోలీసులకు పక్కా సమాచారం ఇవ్వాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేసారు. గ్రామాల్లో ప్రజలు తరచూ గొడవలు,ఘర్షణలకు దూరంగా ఉంటూ తమతమ పనులు చేసుకుంటూ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జీవించాలన్నారు. ఎవరైన, ఎంతటివరైన సరే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని పోలీసు విధులకు భంగం కలిగిస్తే మాత్రం చట్ట పరమైన కఠిన చర్యలు తప్పవని అర్బన్ సిఐ రామారావు స్పష్టం చేసారు.

## జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో ఆకస్మిక తనిఖీలు

– తాడిపత్రిలో అనధికారికంగా బాణాసంచా విక్రయాలు సాగిస్తున్న దుకాణాలపై పోలీసుల దాడులు

– రెండు దుకాణాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన సరుకు సీజ్



**అనంతపురం సెప్టెంబర్ 18 మనం న్యూస్ ప్రతినిధి :** తాడిపత్రి పట్టణంలో అనధికారికంగా బాణాసంచా విక్రయాలు సాగిస్తున్న దుకాణాలపై బుధవారం పోలీసులు దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో తాడిపత్రి అర్బన్ సి.ఐ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది పలు జనరల్ స్టోర్లలో ఆకస్మిక తనిఖీలు చేశారు. రెండు దుకాణాల్లో అక్రమంగా టపాసులు నిల్వ ఉంచుకున్నట్లు వెల్లడి కావడంతో ఆ సరుకు సీజ్ చేశారు. అనంతరం... పలు దుకాణాల యజమానులతో అర్బన్ పోలీసు స్టేషన్లో సీఐ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.వ్యాపారులకు నోటీసులు కూడాఅందజేశారు.అనధికారికంగాటపాసులు నిల్వ ఉంచుకున్నా, విక్రయించినా,రవాణాచేసినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.

# గణనాథుడికి ప్రత్యేక పూజలు

– ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర, సెప్టెంబర్ 18,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని మారుతి నగర్లో శ్రీ గణనాథుడికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రత్యేక పూజలు జరిపించారు. పట్టణంలోని వినాయక ప్రతిమలు నిమజ్జనంలో భాగంగా మారుతి నగర్ లోని విగ్నేశ్వరుడికి ముందు పండుగా వాతావరణంలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు,భక్తులు స్వామి వారికి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.వినాయక ఉత్సవ కమిటి వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే రాజు శ్రీ విఘ్నేశ్వరుడి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు యువత వినాయక కమిటీ నిర్వాహకులు, కాలనీ మహిళలు శాలువాకప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి ఎమ్మెల్యే రాజు దంపతుల ఫొటోని బహుకరించారు. మారుతీ శ్రీ అభయ వినాయక గణపతి పూజ కూడా హాజరయ్యారు.స్వామి వారిని దర్శించుకుని మహామంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు. కాలనీలోని యువకులు మహిళలు, ప్రజలు ఎమ్మెల్యే రాజుకు గణస్వాగతం పలికారు.కండువాకప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.పట్టణంలో పలు వినాయకుడి పూజకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రావడం మాకుచాలా ఆనందంగా ఉందని ప్రజలు, మహిళలు, యువకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం విశేషం.



# నా ఉపిరి ఉన్నంత వరకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తా...

– ఈ గడ్డ ప్రజల రుణం తీర్చుకోలేనిది – మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి – అడుగడుగునా మాజీ మంత్రి పల్లెకు ప్రజలు నీరాజనాలు

– తమ్ముళ్ళ ఆధ్వర్యంలో గజమాలలు, భారీ కేక్ లు ఏర్పాటు – పల్లెకు బర్త్ డే విసేష్ చెప్పడానికి పుట్టపర్తిలో పోటెత్తిన జనం





**పుట్టపర్తి సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** నా ఊపిరి ఉన్నంతవరకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ గడ్డ ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. మాజీ మంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం పుట్టపర్తి లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు.పుట్టపర్తి రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలోపుట్టపర్తి మున్సిపల్ పరిధిలో రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో వందలాది మంది అభిమానులు తరలి వచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గజమాల భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు.తెలుగు యువత ఆధ్వర్యంలో పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఎదురుగా తెలుగు యువత నాయకులు అంబులెన్స్ రమేష్ ,గంగాధర్ ,చలపతి, రామగిరి శేఖర్, జనార్దన, కొనప్ప, వైవి చౌదరి, కిరణ్ ఆధ్వర్యంలో 60 మంది ప్రభుత్వ విద్యార్థులకు పుస్తకాలు, నోట్ పుస్తకాలు , పెన్నులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఐటీడిపి అధ్యక్షుడు జయప్రకాశ్ ఆధ్వర్యంలో టిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు జయప్రకాశ్ ఆధ్వర్యంలో భారీ గజమాలతో మాజీ మంత్రిని సత్కరించారు వారి ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. సామకోటి ఆధ్వర్యంలో మహాగని మొక్క నాటిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. మాజీ మంత్రి జన్మదినం సందర్భంగా డాక్టర్ శంకరనారాయణ మొక్కలు పంపిణీ చేశారు.కొత్త చెరువు లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులుఘనంగాస్వాగతంపలికి నీరాజనాలు పలికారు.కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. ఓడి చెరువు మండలం: ఓడి చెరువు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జయచంద్ర, బొడ్డు జయన్న ,తుమ్మల మహబూబ్ బాషా, సాదిక్ ,జౌళి బాబా, లక్ష్మీనారాయణ రెడ్డి, ఎద్దులనరసింహ రెడ్డి ,శివశంకర్ రెడ్డి,చంద్ర ,వెంకట రంగారెడ్డి ,శ్రీనివాసులు మాజీ మంత్రికి ప్రత్యేక పూల మాల వేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే బుక్క పట్నం మండలం నుంచి మండల కన్వీనర్ మల్లీ రెడ్డితో పాటు మండల టిడిపి నాయకులు భారీగా తరలివచ్చి మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు, ఆమడగూరు మండలం నుంచి మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి తోపాటు టీడీపీ నాయకులు కృష్ణమూర్తి గోపాల్ రెడ్డి రాజారెడ్డి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలనాయక్ ,కుమార్‌రెడ్డి తదితరులు పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.మామిల్లకుంటక్రాస్ఆధ్వర్యంలో పుట్టపర్తి మండలటిడిపినాయకులు మామిళ్ళకుంట క్రాస్‌లో మండల కన్వీనర్ విజయ్ కుమార్ తో పాటు టిడిపిమండలనాయకులు కార్యకర్తలు కేకే ఏర్పాటు చేసిమాజీమంత్రికిశుభాకాంక్షలు తెలి పారు. పుట్టపర్తిమున్సిపాలిటీకి చెందిన టిడిపి నాయకులు మండల కన్వీనర్ రామాంజనేయులు, సుధాకర్ మహమ్మద్‌రఫీ,రత్నపు చౌదరి గంగాధర్ నాయుడు సురేష్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







# భూమానందశ్రమలో అన్నదానం వస్త్రదానం

– ఆశ్రమం వ్యవస్థాపకులు ధనుంజయ స్వామి





**మడకశిర, సెప్టెంబర్ 18,మనంన్యూస్:** మడకశిర పట్టణం సమీపంలోని పెనుకొండ రోడ్డులోగల భూమానందశ్రమంలో బుధవారం పౌర్ణమి సందర్బంగా భక్తులకు అన్నదానంతో పాటు, వస్త్రదానం చేపట్టినట్లు ఆశ్రమం వ్యవస్థాపకులు, ప్రముఖ శుభ వాస్తు పండితులు చందకచర్ల ధనుంజయ స్వామి తెలిపారు. ఈ సందర్బంగా స్వామి మాట్లాడుతూ ఆశ్రమంలో ప్రతి పౌర్ణమి రోజు ఆశ్రమంలో భజన కార్యక్రమాలతో పాటు వివిధ భక్తిపూర్వక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెల్సిందే నన్నారు. అదేవిదంగా ప్రతినెల 3వ తేదిన ఆశ్రమంలో ఉచిత వాస్తు సలహాలు ఇవ్వడం దూరప్రాంతాలనుంచి వచ్చే వారికి భోజన వసతి ఏర్పాటు చేస్తున్న విషయం విదితమేనన్నారు. గత నెల నుంచి ఆశ్రమంలో నిత్యాన్న దానం ప్రారంభించడం జరిగిందన్నారు. అయినను ఈ పౌర్ణమి రోజు సందర్బంగా మహిళలు, పురుషులకు వస్త్రదానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో జరుగుతున్న అభివృద్ధి కనబడదా?

ఎమ్మెల్యే రాజు పట్ల వైసిపి తప్పుడు ప్రచారంపట్ల ఖండన – రాష్ట్ర కుంచిటివక్కలిగ సాధికారత కన్వీనర్ పాండురంగప్ప





**మడకశిర, సెప్టెంబర్ 18,మనంన్యూస్:** ఎన్డీఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రత్యేక చొరవతో మడకశిర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మడకశిర వైసిపి ఇంచార్జీ ఈరలక్కప్ప అనవసరమైన తప్పుడు ఆరోపణలు చేసారని రాష్ట్ర కుంచిటివక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప, టిడిపి జిల్లా కార్యదర్శి బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ కార్యదర్శి ఎస్. రవిభూషణ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం వారు రొళ్లలోని టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైయస్సార్ పార్టీ ఇంచార్జీ ఈరలక్కప్ప వారి పార్టీ కరపత్రిక సాక్షి దిన పత్రికలో అనుచిత వ్యాఖ్యలు రాయించడం ఎంతవరకు న్యాయమని వారు ఘాటుగా ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలకు సంబంధించి రూ 75 కోట్లు నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు.అదేవిధంగా రైల్వేశాఖ మంత్రితో చర్చించి మడకశిరకు త్వర త్వరగా రైల్వే నిర్మాణం పనులు పూర్తిచేసే దిశగా కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ మంత్రి కుమారస్వామి ని కలిసి మడకశిర నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ చర్చించిన విషయం నిజం కదాఅన్నారు.అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలోని కుంచిటివక్కలిగ సముదాయంను ఒబిసి జాబితాలోకి చేర్చాలని, వాల్మీకి కులస్తుల్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని తనదైన శ్రమతోఎమ్మెల్యేపాటుపడ్తుతున్నరన్నారు. మడకశిర అభివృద్ధికోసంనిరంతరంపాటు పడుతున్న ఎమ్మెల్యే పైన అవాస్తవాలు వక్రీకరించి రాస్తున్న సాక్షి పత్రిక పై వారు మండిపడ్డారు. నియోజకవర్గంలో ఏ గ్రామాల్లో కూడా మంచినీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్త చర్యలు పైన ప్రత్యేకంగా స్పందించి ఏ గ్రామాలైన తాగునీటి లేకపోతే 24 గంటల్లోనే బోర్లు తవ్వించి నీటి సరఫరా చేసిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. వైయస్సార్ ప్రభుత్వ హాయంలో ఐదు సంవత్సరాలలో కనీసం మడకశిర పట్టణంలో నడి రోడ్డున ఉన్న విద్యుత్ స్తంభాలు కూడా తీయలేని దద్దమ్మ ప్రభుత్వం అని ఎమ్మెస్‌రాజువారంరోజుల్లోనే ఆ విద్యుత్ స్తంభాలను తొలగించి ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ప్రతిరోజు నిరం తరం మడకశిర అభివృద్ధి కోసమే పాటుపడుతున్న ఎమ్మెల్యేకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారు విరుచుకుపడ్డారు. ఎప్పటికైనా వాస్తవాలను తెలుసుకుని మాట్లాడుట నేర్చుకుంటే మంచిదని వారు హితవుపలికారు.

# జిల్లా కలెక్టర్ కలిసిన అదనపు ఎస్పీ



**పుట్టపర్తి సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆర్ల శ్రీనివాసులు బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలుతెలిపారు. ఈసందర్బంగాజిల్లాలోశాంతి భద్రతలు నెలకొల్ప డానికి తన వంతు కృషి చేస్తాననిఅదనపు ఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగానెలకొన్నసమస్యలపై జిల్లా కలెక్టర్,అదనపు ఎస్పీ చర్చించుకున్నారు.

# ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌కి నామినేట్ అయిన ఉమ్మడి అనంతపురం జిల్లా యువకులు






**కదిరి సెప్టెంబర్ 18 మనం న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గానికి చెందిన బాదుల్లా దర్శకునిగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసిన హార్రర్ వెబ్ సిరీస్ ఇగ్బో ఎంతో త్రిలింగ సాగే ఈ వెబ్ సిరీస్ బెస్ట్ షార్ట్ ఫిలిం డైరెక్టర్ అవార్డుకు నామినేట్ అయ్యాడు అదేవిధంగా అంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం , కంబదూరు మండలం , నూతిమడుగు గ్రామం చెందిన కే.కార్తీక్ అనే యువకుడు మహా శివ అనే ఒక షార్ట్ ఫిల్మ్ నీ ఆ యొక్క మహాశివుని ఆలయం గురించి దాని ప్రాధాన్యత కథనం మీద సాగే బడ్జెట్ షార్ట్ ఫిలింగా 30 రోజులలో ఆ షార్ట్ ఫిల్మ్ ని నిర్మించడం చిత్రీకరించారు అయితే ఈ రెండు లఘు చిత్రాలు ఇండియన్ ఫిలిం మేకర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ ఫీలింగ్ ఫెస్టివల్ ఆఫ్ ఒడిస్సాలో అక్టోబర్ 17న 2024 రోజు అవార్డు భువనేశ్వర్ వీరిద్దరూకి అవార్డు ప్రధానోత్సవం జరుగుతుందని తీసుకోబోతున్నారని ఇగ్బో వెబ్ సిరీస్ డైరెక్టర్ బాదుల్లా ఇండియన్ ఫిలిం మేకర్ అసోసియేషన్ వారు వారి వెబ్సైట్ ద్వారా అధికారికంగా ప్రకటించారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన జీవన్ జ్యోతి పాఠశాల విద్యార్థులు

**ధర్మవరం సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** పట్టణములోని జీవన్ జ్యోతి పాఠశాలలోని ఏడవ తరగతి చదువుతున్న ఎం. రీతు, పి ప్రియ దీప్తి అను విద్యార్థులు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెడ్ మిస్టర్ సుజాత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేపాక్షి లోని నవోదయ పాఠశాలలో నిర్వహించిన జిల్లా సాయి పోటీలలో మా విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ఘనపరిచి, రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం మాకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ విద్యార్థులు ఈనెల 20 నుండి 21వ తేదీ వరకు కడప జిల్లాలోని వేంపల్లి లో జరిగే పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. తదుపరి హెడ్ మిస్టర్ సుజాతతో పాటు ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆమడగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫౌండేషన్ పోటీలు



**ఆమడగూరు, సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు బుధవారం క్రీడా పోటీలు నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడ పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు మండలస్థాయి నుంచి నియోజకవర్గస్థాయికివాలీబాల్‌నుంచి గౌతమ్ సాయి, హరినాథ్, నరేష్,బాబు, మంజునాథ్‌కబడ్డీనుంచిబాలికలుచందన,దీక్షిత, లయశ్రీ , హరిణి, స్పందనలు మండలస్థాయినుంచినియోజకవర్గంస్థాయికిఎంపికైన క్రీడాకారులు నియోజక వర్గకేంద్రంలోజరిగేపోటీలకుపాల్గొంటారనిపాఠశాలప్రధానోపా ధ్యాయులు శ్రీధర్‌తెలిపారు. ఈక్రీడాపోటీలకు ముఖ్య అతిథులుగా ఎంఈఓ జిలాన్‌భాష, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు షబ్బీర్ భాషా, చెన్నకేశవులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి తుమ్మల కుంట్ల పల్లి గ్రామస్తులు విరాళం

– మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి నగదు అందజేత




**ఓడి చెరువు సెప్టెంబర్ 18, మనంన్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఓడి చెరువు మండలం తుమ్మల కుంట్లపల్లి చెందిన గ్రామస్తులు వెంకటేష్ నాయుడు, ముసల్ రెడ్డి వై వెంకటేశ్వర నాయుడు ఎస్ సాంబమూర్తి పి రవి లక్ష్మీనరసు ,జనార్దన రెడ్డి,శ్రీరామ్ నాయుడు,హరుణ్ ,గౌస్ పేరా , పి నరేష్ వేణు నరసింహులు తో పాటు మరికొంతమంది గ్రామస్తులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి 45 వేల రూపాయల నగదును పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె కు ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు. దీంతో ఆ గ్రామస్తులను మాజీ మంత్రి పల్లె అభినందించారు.

## కొత్తపల్లి జయప్రకాష్ అధ్వర్యంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలు



**పుట్టపర్తి సెప్టెంబర్ 18 మనంన్యూస్** : మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలు ఐటీడీపీ నియోజికవర్గ అధ్యక్షుడు కొత్తపల్లి జయప్రకాష్ ఆద్వర్యంలో తెలుగుదేశపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డితో కేక్ కట్ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామ్ లక్ష్మణ్ గంగాధర్ నాయిడు ఐటీడీపీ నియోజికవర్గ అధ్యక్షుడు కొత్తపల్లి జయప్రకాష్ మనోజ్ కుమార్ నియోజికవర్గ ఉపాధ్యక్షుడు దండు అరవింద్ నాయకులు సాకే సుధాకర్ బ్రహ్మ అభినయ్ హరి తేజేశ్వర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులు పనిలో కాదు.. బడిలో ఉండాలి

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సహకరించాలి – సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్ యాదవ్



**అనంతపురం. సెప్టెంబర్ 18 మనంన్యూస్ ప్రతినిధి :** పిల్లలను కూలిపనులకు పంపకుండా బడికి పంపాలని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సహకరిం చాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జీ. శివప్రసాద్ యాదవ్ కోరారు. బుధవారం నగరంలోని సాయి నగర్ లో జాతీయ నిర్మాణ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ముఖ్యంగా బడివయసు పిల్లలను ఇతరత్ర పనులకు పంపరాదని, బడికి పంపి బాగా చదివించాలన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజలు సహకరించాలని కోరారు. యువత మనదేశ చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. యువత బాధ్యతాయుతంగా అడుగులు వేసినప్పుడే సమాజం అభివృద్ధి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో న్యాయం ఉండడానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయ సేవలను అందిస్తోందన్నారు. న్యాయ విజ్ఞాన సదస్సులు, లోక్ అదాలత్ లు నిర్వహిస్తోందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న యువత క్రమశిక్షణతో సేవా దృక్పథంతో తమ వృత్తిలో రాణించాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎన్. శ్రీదేవి మాట్లాడుతూ చిన్నారులలో పోషకాహార లోపం లేకుండా చూడాలన్నారు. నిత్య జీవితంలో నాణ్యత లేని అధిక ధరల ఆహారం బదులుగా, నాణ్యత, పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని పిలుపునిచ్చారు. బడి మానివేసి నిరాదరణకు గురైన చిన్నారులను ఆదుకోవడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. బాల్యవివాహాలు నిరోధించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు. కార్మిక శాఖ అధికారి రమాదేవి మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు విధిగా తమ పేర్లను కార్మిక శాఖలో నమోదు చేసుకొని గుర్తింపు కార్డులు పొందాలన్నారు. తద్వారా జీవిత బీమా సౌకర్యం కలుగుతుందని సూచించారు. న్యాయవాది హరికృష్ణ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సేవలను, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాలను వివరించారు. జాతీయ నిర్మాణ అకాడమీ సంచాలకులు గోవింద రాజులు తమ అకాడమీ అందిస్తున్న సేవలను వివరించారు. వృత్తి నైపుణ్య శిక్షణ పొందుతున్న యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మా స్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం

– డిఎంఅండ్‌హెచ్ ఓ.డాక్టర్ మంజు వాణి



**పుట్టపర్తి సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** మా స్థాయిలో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించి ఆశ వర్కర్లకు న్యాయం చేస్తామని శ్రీ సత్యసాయి జిల్లా ఆరోగ్య, వైద్యాధికారి డాక్టర్ మంజు వాణి పేర్కొన్నారు. గత కొంతకాలం నుండి జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్ల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తున్న ఎలాంటి ఫలితం లభించకపోవడంతో ధర్నాల సైతం నిర్వహించారు. ఈ తరుణంలో బుధవారం ఆశ వర్కర్లు ,జిల్లా వైద్యాధికారులు, సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో జాయింట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబశివ, ఆశ వర్కర్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా జిల్లాలోని పలు పీహెచ్సీల లో ఆశా వర్కర్లతో వెట్టిచాకిరి చేయించడమే కాక వారిపై లేనిపోని నిందలు మోపుతున్నారని అలాంటి తరుణంలో పీహెచ్సీలో ఆశ వర్కర్లకు పనులు ఎందుకు అప్పజెప్పాలని ప్రశ్నించారు. అంతేకాక పట్నం పిహెచ్సిలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలను, అబద్ధమని అధికారుల ముందు చెప్పాలని వారిని ఒప్పించే ప్రయత్నం చేశారని తెలిపారు. రొళ్ల పీహెచ్సీలో ఆషా డే నిర్వహిస్తే గుడిబండ నుండి రోళ్లకు వెళ్లడానికి ఒక్కొక్క ఆశా వర్కర్ కు 200 రూపాయలు దాకా ఖర్చు అవుతుందని అలాంటి సమావేశం గుడిబండలోనే నిర్వహించాలని సూచించారు. నాణ్యమైన యూనిఫారం ఆశాలకు అందివ్వాలని, ఏంఎల్‌హెచ్‌పీల ద్వారా ఆశాలకు సమస్యలు ఎదురవుతున్నాయని వారిని పిలిపించి జిల్లా అధికారులు సద్ది చెప్పాలన్నారు. సచివాలయాల్లో ఆశ వర్కర్లు రెండు చోట్ల మ్యాపింగ్ అయ్యారని అది సరి చూడాలని, ఆశలకు స్టేషనరీ రికార్డులను తక్షణ అందించాలని కోరారు. ఏఎన్ఎం లేని సమయాల్లో విలేజ్ క్లినిక్లను ఆశలతో తెరవమనడం అందులో పనులు చేయించడం సబబు కాదని ,అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. వీటన్నింటినీ జిల్లా అధికారులు మినీట్స్ బుక్‌లో నమోదు చేసి వెంటనే పరిష్కార మార్గాలు చూపుతామని తెలిపారు. తమ పరిధిలో ఉన్న వాటిని ఇక్కడే పరిష్కరించి మిగిలిన వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డాక్టర్ మంజువానితో పాటు డిఐఓ నాగేంద్ర నాయక్ డీసీఎం త్రిలోక్నాథ్, డిపిహెచ్ఓ వీరమ్మ, సీనియర్ అసిస్టెంట్ బాబా, ఆఫీస్ సూపర్డెంట్ ఉదయ్ కుమార్ సూపర్డెంట్ నాగభూషణం డిపిఎం కుళ్లాయప్ప నాయక్, ఎస్ ఓ కళాధర్ ,డిటిసి తిప్పయ్య, ఏవో జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేము తీసుకునే నిర్ణయాల పట్ల పీహెచ్సీలకు ఆశాలకు సమాచారం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబశివ, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు త్రివేణి ,సౌభాగ్య, ఆఫీస్ బేరర్లు, రాధా మంజుల వరలక్ష్మి కళావతి సిపిఎం కార్యాలయఆఫీస్ బ్యార ర్ సిద్దు ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేష్‌తో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వందమందికి పైగా ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# తుంపర్తి భూ బాధిత రైతులకు న్యాయం చేయండి

రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రికి పరిటాల శ్రీరామ్ విన్నపం

**ధర్మవరం సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** మండలంలోని తుంపర్తి గ్రామ రైతుల నుంచి గృహ నిర్మాణాల కోసం సేకరించిన భూములకు ఇవ్వాల్సిన పరిహారం గురించి నియోజకవర్గం టి.డీ.పి ఇంచార్జి పరిటాల శ్రీరామ్ బుధవారం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కోరారు. తుంపర్తి గ్రామానికి చెందిన 90మంది నిరుపేద రైతు కుటుంబాల నుంచి గతంలో 210ఎకరాల భూమిని గృహ నిర్మాణాల కోసం సేకరించారన్నారు. ఒక ఎకరాకు రూ.5లక్షల పరిహారం చెల్లిస్తామని చెప్పడం జరిగిందన్నారు. కొంతమంది పరిహారం తీసుకున్నారని, అయితే మెజారిటీ రైతులు అంగీకరించక పోవడంతో వారికి ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వకుండా గృహాలను నిర్మించారన్నారు. ఈ అన్యాయంపై సంబంధిత రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా వెంటనే రైతులకు న్యాయం చేయాలని న్యాయస్థానం ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే రైతులు పరిహారం కోసం అధికారుల చుట్టూ ఎన్ని మార్లు తిరిగినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. గతంలో జిల్లా పర్యటనకు వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి వై. ఎస్.జగన్మోహన్ రెడ్డి ధర్మవరం నుంచి పుట్టపర్తి విమానాశ్రయానికి అదే రోడ్డు మార్గంలో వెళుతుండగా రైతులు తమ సమస్యను విన్నవించుకుందామని అడ్డుకొని ఆపే ప్రయత్నం చేయగా ఆయన ఆగకుండా వెళ్లిపోవడం జరిగిందన్నారు. అంతేకాక ఆందోళన చేసిన వారిపై కేసులు బనాయించారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తుంపర్తి రైతులు, ప్రజలు పార్టీ నిర్ణయించిన ఎన్డీఏ అభ్యర్థి సత్యకుమార్ గెలుపుకు చురుకుగా పనిచేశారన్నారు. తాను కూడా ఎన్నికలకు మునుపు దీనిపై న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం రైతులకు జరిగిన నష్టాన్ని గమనించి వెంటనే వారికి పరిహారాన్ని మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని శ్రీరామ్ రెవెన్యూశాఖ



మంత్రిని కోరారు. పరిహారం కోసం ఆందోళన చేసిన రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని కోరారు. దీనిపై అన్ని అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ పరిటాల శ్రీరామ్ కు హామీ ఇచ్చారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మంత్రి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగాకలిశారు. నియోజకవర్గంలోని పలు అంశాల గురించి శ్రీరామ్ లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు.

## ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు

తహసీల్దార్ శ్రీధర్ మూర్తి



**పామిడి సెప్టెంబర్ 18 మనంన్యూస్:** స్థానిక మండల పరిధిలోని కొండా పురం రైల్వే గేటు పక్కన సమీపంలో గల కొండప్రాంతంలో అక్రమంగా కొందరు ఆక్రమించుకొని అక్రమంగా డబ్బు వసూలు చేస్తూ పక్క మండలాల వారికి మేము ఇప్పిస్తాము అని నమ్మబలికి మోసంచేస్తున్నారు ,ఇప్పుడుకొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించి తహసీల్దార్ సిబ్బందితో కలసి సదరు భూమిని ప్రత్యక్ష తనిఖీ చేసి ఇప్పటినుండి గ్రామ సర్వే నెం.1 నందు గల కొండ పోరంబోకు భూమిని కొద్ది మంది సుమారు 50 మంది ఆక్రమించుకొని వున్నట్లు నిర్దారణ అయినది. ఇవన్నీ కూడా అక్రమ నిర్మాణాలుగా భావించడమైనది. గతంలో వీటిని రెండు సార్లు పూర్తిగా తొలగించినా కూడా పునరావృతం అవుతున్నాయని నిర్ధారణ అయినది, ఇటీవల ఎన్నికల కాలములో ప్రస్తుత నిర్మాణాలు గావించినట్లు తెలిసినది. కావున తక్షణమే వీటిని తొలగించి సదరు ప్రాంతమును ఖాళీ చేయవల సినదిగా ఆక్రమణ దారులకు తెలియచేయడమైనది. అట్లు స్వయముగా తొలగించుకొనని యెడల పోలీసుల సహకారముతో తొలగించబడునని హెచ్చరిఇస్తున్నామన్నారు. ఈ సందర్భముగా గ్రామ నౌకర్ల సహాయముతో 10 (పది) తాత్కాలిక గుడిసెలను కూడా తొలగించడం జరిగినది. ఇప్పటినుండి ఇది పునరావృతం అయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డ్వామా ఇన్ ఛార్జ్ పీడీగా పి.విజయలక్ష్మి

ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్



**అనంతపురం సెప్టెంబర్ 18 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లా డ్వామా ఇన్ ఛార్జ్ పీడీగా పి.విజయలక్ష్మిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో డ్వామా పీడీగా ఉన్న వేణుగోపాల్ రెడ్డిని మాతృశాఖకు బదిలీ చేస్తూ గత వారంలో ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో డ్వామా జిల్లా కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న సీనియర్ డి.ఎల్. డి.ఓ పి.విజయలక్ష్మిని ఇన్ ఛార్జ్ పీడీగా నియమించారు. ఇన్చార్జి పిడి విజయలక్ష్మి గతంలో మెప్మా పీడీగా, ఐసిడిఎస్ పీడీగా పనిచేశారు. కరోనా సమయంలో మంచి సేవలు అందించి జిల్లా అధికారుల ప్రశంసలు పొందారు. ఇన్చార్జి పీడీగా విజయలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుకు 80శాతం రాయుతిపై ఉలవ విత్తనం పంపిణీ

– రొళ్ల ఎఓ జయలక్ష్మీ



**రొళ్ల (మడకశిర), సెప్టెంబర్18,మనంన్యూస్:** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో పంటలు సాగుచేయని బీడు భూములు ఉన్న రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం అర్హులైన రైతులకు ప్రభుత్వం 80శాతం రాయితీతో కూడిన ఉలవలు విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు రొళ్ల మండల వ్యవసాయ శాఖ అధికారిణి జయలక్ష్మీ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని అర్హులైన రైతులు ఆయా రైతు సేవ కేంద్రాల్లో 80 శాతం రాయితీపై విత్తన పంపిణీ ఆన్లైన్ ప్రక్రియ ద్వారా పొందగలంన్నారు.అర్హులైన రైతులు అనగా పంట వేయని బీడు భూములు కల రైతులు వారి యొక్క ఆధార్ తీసుకొని రైతు సేవ కేంద్రంలో సంప్రదిం చల న్నారు. రైతులకుడికృషియాప్ద్వారా విత్తనం పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. 80శాతం రాయితీ ఉలవ వితనానికి రైతు వాటా రూ 174 చెల్లించాలన్నారు. 10 కేజీల ఉలవలు విత్తనం ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ సదావకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకుని లబ్దిపొందాల్సిందిగా ఎఓకోరారు.కార్యక్రమంలోఎఇఓలు,రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు పరిటాల ట్రస్ట్ సాయం

సీఎం చంద్రబాబుకు రూ.5లక్షల చెక్కును అందజేసిన పరిటాల శ్రీరామ్.. నారా లోకేష్‌ను కలసిన శ్రీరామ్



**అనంతపురం సెప్టెంబర్ 18 మనం న్యూస్ ప్రతినిధి:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం బుధవారం తెలుగుదేశం నేత పరిటాల శ్రీరామ్ తన పరిటాల ట్రస్ట్ తరపున రూ. 5లక్షల విరాళాన్ని చెక్కు రూపంలో సీఎం చంద్రబాబు నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పేద ప్రజలు ఎక్కడ కష్టాల్లో ఉన్నా తమ పరిటాల ట్రస్ట్ సాయం అందిస్తుందన్నారు.ఇటీవల విజయవాడ ప్రాంతంలో కనీ వినీ ఎరుగని రీతిలో వరదలు వచ్చి.. వేలాది మంది నిరాశ్రయులయ్యార న్నారు.చాలా కుటుంబాలు సర్వస్వం కోల్పోయాయన్నారు.ఈ నేపథ్యంలో బాధితులకు తమ వంతు సాయం అందించాలన్న ఉద్దేశ్యంతో తాను రూ. 5లక్షలు విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు.ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న తన పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు విజయవాడ వరద బాధితులను అన్నివిధాలా ఆదుకుంటోంద న్నారు. విజయవాడ వరద బాధితుల ఆవేదన అంతా ఇంతా కాదని, వారు నష్టపోయింది చూస్తే.. మనం ఎంత ఇచ్చినా తక్కువే అవుతుంద న్నారు. అందుకే తన వంతుగా ఈ సాయం చేస్తున్నట్టు శ్రీరామ్ తెలిపారు. మరోవైపు శ్రీరామ్ తల్లి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజయవాడ వరద బాధిత ప్రాంతాల్లో మూడు రోజుల పాటు పర్యటించి బాధితులకు బాసటగా నిలిచారు. నిత్యవసరాలను పంపిణీ చేయడమే కాకుండా, అక్కడి కాలనీలు శుభ్రం చేసే కార్యక్రమాల్ని పర్యవేక్షించారు. బాధితుల ఇళ్ల వద్దకే వెళ్లి వారి కష్ట, నష్టాలు తెలుసుకుంటూ వారిలో ధైర్యం నింపారు. కాగా పరిటాల శ్రీరామ్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.



## వైయస్ జగన్‌ను కలిసిన ఎల్ఎం

– వైసిపి అధినేతతో పలు విషయాలపై కాసేపు ముచ్చటింపు

**అనంతపురం, సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని బుధవారము వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎల్. ఎం.మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాల పైన చర్చించడం జరిగిందని సమాచారం.



## విజయవాడ వరద బాధితుల సహాయార్థం విరాళమిచ్చిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

మంత్రి నారా లోకేష్‌కు చెక్కు అందజేత



**అనంతపురం. సెప్టెంబర్ 18 మనం న్యూస్ ప్రతినిధి :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి సింగనమల నియోజకవర్గం పరిధిలోని బుక్కరాయ సముద్రం జన చైతన్య నగర్ కాలనీ ప్రజలు ఇచ్చిన చెక్ ను రాష్ట్ర ఐ.టి. శాఖ మంత్రి నారా లోకేష్‌కు శింగనమల ఎమ్మెల్యే బండారుశ్రావణిశ్రీఅందజేశారు.బుధవారంమంగళగిరిలోని సి.కె. కన్వెన్షన్‌లో కూటమి ఎమ్మెల్యేలు, యం.పి.ల సమావేశం జరిగింది. అనంతరం మంత్రి నారా లోకేష్ తో ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కలిసారు. చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ వరద బాధితుల సహాయార్థం చేయుతనందించిన సింగనమల నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# భాద్రపద పూర్ణిమకు ఎంతో విశిష్టత

– విష్ణువుకే శాప విముక్తినిచ్చిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం

**మడకశిర, సెప్టెంబర్ 18,మనంన్యూస్:** భాద్రపద మాసంలో పూర్ణిమకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున విష్ణువు రూపమైన శ్రీ సత్యనారాయణ స్వామికి భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు. అదే రోజు, ఉమా మహేశ్వర ఉపవాసం కూడా చేస్తారు. ఈరోజు కూడా చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. ఎందుకంటే అదే రోజు పితృపక్షం వస్తోంది.ఈరోజున పితృదేవతలకు అర్ఘ్యమివ్వడం. గోమాతకు అవిసె ఆకులు ఇవ్వడం శుభ ఫలితాలను ఇస్తాయి.భాద్రపద పూర్ణిమ నాడు సత్యనారాయణ స్వామిని ఆరాధించడం ద్వారా ఈతిబాధలు తొలగిపోతాయి. ఉదయం నిద్రలేచి శుచిగా స్నానమాచరించాలి. తీర్థాలు, కొలను, చెరువుల్లో అయితే మంచిది. సత్యనారాయణ వ్రతం ఆచరించడం పూజకు పువ్వులు ప్రసాదం సమర్పించడం చేయాలి. సత్యనారాయణ కథను విన్న తర్వాత ప్రసాదాన్ని తీసుకోవడం మరవకూ డదు. ఆపై బ్రాహ్మణులకు వస్త్రదానం చేయాలి. అలాగే ఉమా మహేశ్వర వ్రతం కూడా ఈ రోజు ఆచరించవచ్చు. భాద్రపద పూర్ణిమ రోజున ఉపవాసం చేస్తారు. ఉమా మహేశ్వర వ్రతం మహిళలకు చాలా ముఖ్యం. దాని ప్రభావంతో, మహిళలు దీర్ఘ సుమంగళీ ప్రాప్తాన్ని సంపాదించుకోవచ్చు. వారికి తెలివైన సంతానంతో పాటు అదృష్టం కూడా వరిస్తుంది.శివపార్వతి దేవి విగ్రహాన్ని, లేదా పటాన్ని పూజగదిలో వుంచి వారికి ధూపం, దీపం, అత్తరు, పువ్వులు సమర్పించాలి. స్వచ్ఛమైన నెయ్యితో కలిపిన ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించాలి.మత్స్య పురాణంలో ఉమా–మహేశ్వర్ వ్రతం ప్రస్తావించబడింది. ఒకసారి దుర్వాస మహర్షి భగవంతుడు శంకరుని దర్శనం ముగించి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో శ్రీ మహా విష్ణువును కలిశాడు. శివుడు విష్ణువుకు ఇచ్చిన బిల్వ మాలను ఆయనకు కానుకగా ఇచ్చారు. విష్ణువు దానిని గరుడ మెడలో వేశాడు. ఇది చూసిన మహర్షి దుర్వాసకు కోపం వచ్చి అతన్ని శపించాడు.విష్ణువును హెచ్చరించాడు. శివుడిని అగౌరవపరిచారు. కాబట్టి, శ్రీ మహాలక్ష్మి నుంచి దూరమవుతారని విష్ణువును శపిస్తాడు. క్షీర సాగరం నుంచి మీరు దూరమవుతారని.. శేషనాగు కూడా మీకు సహకరించదని శపిస్తాడు. ఇది విన్న విష్ణువు గౌరవంగా శాపం నుండి విముక్తి పొందటానికి పరిష్కారాన్ని అడిగాడు. అప్పుడే దుర్వాస మహర్షి ఉమామహేశ్వర వ్రతం ఆచరించాలని ఉపాయం చెప్తాడు. ఆ రోజు ఉపవాసం చేయమని మహర్షి వెల్లడిస్తాడు. అలా ఉమామహేశ్వర వ్రతం ఆచరించిన తర్వాతే శ్రీ మహా విష్ణువు లక్ష్మీదేవిని తిరిగి పొందగలిగాడని పురాణాలు చెప్తున్నాయి.అలాగే భాద్రపద మాసంలో వచ్చే ఈ పూర్ణిమకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.



**సమాచార సేకరణ:**
**కె. సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు**

# మాజీ మంత్రి పల్లెకు బర్త్ డే విషెష్ వెల్లువ..

– మాజీ మంత్రి పల్లె జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కుటుంబ సభ్యులు



**అనంతపురం, సెప్టెంబర్ 18, మనంన్యూస్ :** మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు అనంతపురంలో ఘనంగా నిర్వహించారు. అనంతపురం నగరంలోని బస్టాండ్ సమీపంలోని పల్లె నివాసానికి ఉదయం నుంచే మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి విశేష్ చెప్పడానికి భారీగా తరలివచ్చారు. అనంతపురం, సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న టీడీపీ, జనసేన, బిజెపి, నాయకులు కార్యకర్తలు అభిమానులు, అధికారులు, అనధికారులు, పలువురు జిల్లా వ్యాప్తంగా అన్ని పాత్రికేయులు భారీగా తరలివచ్చారు. పుట్టపర్తి నియోజకవర్గం ఓడి చెరువు, ఆమడగూరు, నల్లమాడ, బుక్కపట్నం, కొత్త చెరువు, పుట్టపర్తి మండలాల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చి జన్మదినం సందర్భంగా మాజీ మంత్రికి పుష్ప గుచ్ఛం అందించి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా అనంతపురం, హిందూపురం, గుత్తి, గుంతకల్లు, కదిరి, ధర్మవరం, కళ్యాణదుర్గం, రాయదుర్గం, ముదిగుబ్బ ప్రాంతాల నుంచి పల్లె అభిమానులతోపాటు బాలాజీ, పీవీకేకే, సప్తగిరి పాఠశాల ఉద్యోగులు, సిబ్బంది భారీగా తరలివచ్చారు. బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు. మాజీ మంత్రిని శాలువాతో ఘనంగా సత్కరించారు. పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు, కలశాల యాజమాన్య ప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బంది మాజీ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. కలశాల ఆవరణలో విద్యార్థులు , ఉద్యోగులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేశారు. ప్రతి ఒక్కరూ మాజీ మంత్రికి జన్మదినం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రామ్ నగర్ లో ఉన్న మాజీ మంత్రి వియ్యంకుడు కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి అయన సతీమణి సౌభాగ్య రాణిలు పల్లె రఘునాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రికి విద్యుత్, రెవిన్యూ, పీఆర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, అటవీ, పంచాయతీ రాజ్ ఉద్యోగులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పీవీకేకే కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, బండి రమేష్ బాబు, శర్మ, మనోహర్ రెడ్డి, రవీంద్రా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రమణ, సంతోష్ కుమార్ రెడ్డి, బాషా ,ధనుంజయ రెడ్డి, రెవిన్యూ విశ్రాంత అధికారి వెంకటేష్ ,మేనేజర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ డిఎస్పికి శుభాకాంక్షలు తెలిపిన ప్రభాకర్ రెడ్డి



**రాప్తాడు, సెప్టెంబరు 18, మనంన్యూస్:** అనంతపురం రూరల్ డిఎస్పీగా టి.వెంకటేశులుబుధవారంబాధ్యతలుస్వీకరించాడు.రాప్తాడు డీఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన వెంకటేశులకు మరూరు టోల్ ప్లాజా వద్దతాటి బెల్లంకాఫీ,టీ హెూటల్ యజమాని కంచం ప్రభాకర్ రెడ్డి బుధవారం డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపాడు.

# పేద కుటుంబానికి సహాయం

**అనంతపురం,సెప్టెంబర్18,మనంన్యూస్** : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి పేద కుటుంబానికి సాయం చేశారు. ట్రస్ట్ సభ్యులు మా తమ్ముడు కమలాకర్ వారి సతీమణి భాగ్యలక్ష్మి వారి కుమార్తె తేజస్వి పుట్టినరోజు సందర్భంగా స్టాలిన్ నగర్ లో నివసిస్తున్నటువంటి వృద్ధ దంపతుల రాముడు, వారి భార్య ఈరమ్మ వీరికి కుమార్తె మానసిక వికలాంగురాలు చాలా ఇబ్బందులలో ఉన్నారు. వీరి గురించి తెలియడంతో రెండు నెలలకు సరిపడా ఒక బియ్యం ప్యాకెట్టు, 35 రకాల నిత్యవసర వస్తువులు నగదు రూ. 2వేలను ఇవ్వడమైనది. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. వేడుక రోజులను పుట్టిన రోజులను పెళ్లి రోజులను పండుగరోజులుగా జరుపుకుంటూ అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం మంచిదన్నారు. అలాగే తేజస్వికి పుట్టినరోజు శుభాకాంక్షలు, కమలాకర్ కుటుంబానికి భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్య సిరి సంపదలు ఇవ్వాలని ట్రస్ట్ తరపున మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని చెప్పారు. ఈసందర్భంగాతేజస్వి ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సౌదామణి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




# రాహుల్ పై అనుచిత వ్యాఖ్యలు సహించమ్

– బిజెపి నేత తన్వేందర్ సింగ్ క్షమాపణ చెప్పాల్సిందే

– నిరసనలకు సన్నద్ధం కండి జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 18 మనంన్యూస్:** జాతీయ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాహుల్గాంధీపై బిజెపి నేత తన్వీందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలనుజిల్లాకాంగ్రెస్పార్టీఅధ్యక్షుడుమధుసూదన్రెడ్డి తీవ్రంగా ఖండించారు.రాహుల్కుబిజెపినేతబేషరతుగా క్షమాపణ చెప్పాల్సిందని లేనిపక్షంలో ఆందోళనలు నిరసనలు ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై బిజెపి నేత తన్వీంధర్ సింగ్, శివ సేన షిండే వర్గం ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వాక్యాలను వ్యతిరేకిస్తూ అనంతపురం లోని టవర్ క్లాక్ దగ్గర ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేయాలని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడుగా వై. మధుసుధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన కదిరి డిఎస్పి



**తనకల్లు, సెప్టెంబర్18(మనంన్యూస్):** మండలకేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ను నూతనంగావిధులుహాజరైన కదిరి డి.ఎస్.పిశివనారాయణ స్వామి బుధవారం తనిఖీ చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ వెనక సీజ్ కాబడిన వాహనాలను పరిశీలి ంచి తొందర్లోనే ఈ వాహనాలును రిలీస్ చేసే విధంగా చర్యలు తీసుకుం టామని, అంతే కాకుండా పోలీస్ స్టేషన్లో గదులును కూలంకషంగా పరిశీ లించారు. డిఎస్పీ మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అవాంఛనీయ సం ఘటనలు జరగకుండాచూస్తామని,ప్రజలందరూరాఘవిద్వేషాలకుపోకుండా కలిసికట్టుకుని ప్రశాంత వాతావరణంలో జీవించాలని, ఎవరికి ఏ సమ స్య వచ్చినా స్థానికపోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు.

# పురుగుల మందు తాగి యువతి మృతి



**డి. హీరెహాల్ సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** మండల పరిధిలోని మల్లికేతి గ్రామానికి చెందిన లక్ష్మి వయస్సు 28, భర్త హనుమేష్, ఉదయం 6 గంటల 30 నిముషాలకు మొక్కజొన్నకు వాడే మందు తాగడంతో, దాన్ని గమనించిన ఆమె పిల్లలు గట్టిగ ఆరవడం తో చుట్టుప్రక్కల వారు అక్కడికి చేరుకొని వారి సహాయం తో భర్త కలిసి బళ్లారి నిమ్స్ హాస్పిటల్ లో మెరుగైన చికిత్స కొరకు తరలించార్రు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 9 గంటల సమయంలో మరణించగా మృతిరాలు తల్లి శివమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతురాలుకు ఇద్దరు కొడుకులు, సంతానం, భర్త కు ఆమె భర్త అన్న రమేష్ కు భాగ పరిష్కరాలు విషయం లో తన భర్తకు తోట రాలేదని, మనస్తాపానికి గురై ఇంట్లో ఉన్న మొక్కజొన్న కు వాడే మందు సేవించగా మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రి కు తీసుకెళ్లగా అక్కడే మరణించినట్టు వారు తెలిపారు.

# క్రీడాకారుల ప్రాక్టీస్ షురూ..సందడిగా ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్

నేటి నుంచి ఆఖరి రౌండ్ దులీప్ ట్రోఫీ క్రికెట్ పోటీలు



**అనంతపురం, సెప్టెంబర్ 18 మనం న్యూస్ ప్రతినిధి :** దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో ఇండియా ఏ,బీ,సీ, డీ టీమ్ క్రీడాకారులు బుధవారం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్లో ప్రాక్టీసు ముమ్మరంగా చేశారు. దీంతో స్పోర్ట్స్ విలేజ్లో ఆటగాళ్ల సందడి నెలకొంది. ఆఖరి రౌండ్ మ్యాచ్లు గురువారం నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా సూర్య కుమార్ యాదవ్, మయాంక్ అగర్వాల్, అభిమన్య ఈశ్వరన్, ముషీర్ ఖాన్, తనూష్ కోటియన్, రింకూ సింగ్, కె.ఎస్.భరత్ తదితర క్రీడాకారులు నెట్స్లో బ్యాటింగ్, బౌలింగ్ ప్రాక్టీసులో నిమగ్నమయ్యారు. దులీప్ ట్రోఫీ విజేతగా నిలిచేందుకు జట్లు పోటాపోటీగా తలపడనున్నాయి.



# అనారోగ్యంతో మృతి చెందిన ఏ.ఆర్.ఎస్.ఐ మృతదేహానికి అంత్యక్రియలు

సానుభూతి తెలిపిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ – ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు



**అనంతపురం సెప్టెంబర్ 18 మనం న్యూస్ ప్రతినిధి :** అనారోగ్యంతో మృతి చెందిన ఏ.ఆర్.ఎస్.ఐ బి.నాగరాజు మృతదేహానికి బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ విచారం వ్యక్తం చేసి సానుభూతినందజేశారు. 1990లో బి.నాగరాజు పోలీసుశాఖలో చేరారు. ప్రస్తుతం ఏ.ఆర్.ఎస్.ఐ గా జిల్లా ఏ.ఆర్ విభాగంలో పని చేస్తున్నారు. ఈయనకు భార్య బి.పద్మావతి, కుమారుడు రాహుల్, కూతురు దివ్యదర్శినిలు ఉన్నారు. గత కొన్నాళ్లుగా నాగరాజు అనారోగ్యంతో బాధపడుతున్నారు. మంగళవారం రాత్రి స్థానిక ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. ఈ మృతదేహాన్ని సందర్శనార్థం స్థానిక కళ్యాణదుర్గం రోడ్డు సమీపంలోని తన నివాసంలో ఉంచారు. అనంతరం స్థానిక నవోదయ కాలనీ సమీపంలోని శ్మశాన వాటికలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ జి.మునిరాజ, ఆర్.ఐలు రెడ్డెప్పరెడ్డి, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ, ఆనంద్ పలువురు ఏ ఆర్ ఎస్ఐలు, బ్యాచిమేట్లు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.